## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, ఒంగోలు

## విభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల ప్రకటన

ఆర్.సి.నం.ఎ/144/2019/S.R.D  తేది: . 03.2021

విభిన్న ప్రతిభావంతులు దివ్యాంగులు బ్యాక్ లాగ్ ఉద్యోగాల ప్రకటన - ప్రకాశం జిల్లా 2020-21.

**వివిధ శాఖలలో బ్యాక్ లాగ్ ఉద్యోగ నియామకం గురించి ప్రకాశం జిల్లాకు చెందిన నిరుద్యోగ విభిన్న ప్రతిభావంతుల** నుండి ఈ క్రింద తెలిపిన వివిధ కేటగిరీలకు రిజర్వ్ చేయబడిన 34 బ్యాక్ లాగ్ పోస్టులకై దరఖాస్తులు ఆహ్వానించడమైనది. దరఖాస్తు చివరి తేది : 22.03.2021 సాయంత్రం 05.00. గంటల లోపు. దరఖాస్తు చేసిన నాటికి అభ్యర్థి వయస్సు 18 సంవత్సరములు పైబడి తేది: 01.07.2020 నాటికి 52(42+10) సంవత్సరములు దాటిఉండరాదు.

### (ఎ) డి.ఎస్.సి. పరిధిలోని ఉద్యోగాలు

| క్రమ సంఖ్య | పోస్టుల వివరములు | విద్యార్హత | రిజర్వు చేయబడిన కేటగిరి | | | |
|---|---|---|---|---|---|---|
| | | | దృష్టి లోపము గల దివ్యాంగులు | బధిర మూగ చెవుడు లోపము గల దివ్యాంగులు | శారీరక చలన లోపం గల దివ్యాంగులు | మొత్తము |
| 1 | జూనియర్ అకౌంటెంట్ | ఏదేని డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఆంధ్రప్రదేశ్ వారిచే జారీ చేయబడిన సర్టిఫికేట్ కోర్సు కంప్యూటర్ ఆటోమేషన్/పి.సి మెయింటేనేన్సు మరియు ట్రబుల్ షూటింగ్/వెబ్ డిజైనింగ్ లేదాకంప్యూటర్ నందు బి.కాం/బి.యస్.సి లేదా బి.సి.ఎ/ బి.టెక్./బి.ఇ పరిజ్ఞానము | - | - | 1 (జనరల్) | 1 |
| 2 | జూనియర్ అసిస్టెంట్ | ఏదేని డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు కంప్యూటర్ ఆటోమేషన్ పరిజ్ఞానము | 4 (స్త్రీలు) | 2 (జనరల్) 1 (స్త్రీలు 131) | 1 (జనరల్) | 8 |
| 3 | జూనియర్ ఆడిటర్ | ఏదేని డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు కంప్యూటర్ ఆటోమేషన్ పరిజ్ఞానము | - | 1 (జనరల్) | - | 1 |
| 4 | జూనియర్ స్టెనో | ఏదేని డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు టైపు రైటింగ్ మరియు షార్ట్ హ్యాండ్ ఇంగ్లీష్ హయ్యర్ గ్రేడ్ల యందు ఉత్తీర్ణత | - | 1 (జనరల్) | - | 1 |
| 5 | ల్యాబ్ టెక్నీషియన్ | 1.డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్స్ (DMLT), BSC (MLT) 2. పారా మెడికల్ బోర్డు ఆంధ్రప్రదేశ్ నందు టెక్నికల్ క్వాలిఫికేషన్ సర్టిఫికేట్ రిజిస్టర్ అయి ఉండవలెను. | - | 1 (జనరల్) | - | 1 |
| 6 | ఎలెక్ట్రీషియన్ | ఎలెక్ట్రికల్ డిప్లొమానందు ఉత్తీర్ణత లేదా హయ్యర్ టెక్నికల్ క్వాలిఫికేషన్ | 1 (స్త్రీలు) | - | - | 1 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 7 | యం.పి.హెచ్.ఎ (స్త్రీలు) | ఇంటర్మీడియట్ తో పాటు 2 సంవత్సరముల యం.పి.హెచ్.ఎ ట్రైనింగ్ పారా మెడికల్ బోర్డు నందు రిజిస్టర్ అయి ఉండవలెను | 1 (306 స్త్రీలు) | | 1 (జనరల్) | 2 |
| | | మొత్తము | 06 | 06 | 03 | 15 |

**(ఎ) డి.ఎస్.సి. పరిధిలోనికి రాని ఉద్యోగాలు**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 8 | ఆఫీసు సబార్డినేట్/అటెండర్ | 7 వ తరగతి ఉత్తీర్ణత | 3 ( స్త్రీలు)<br>1 (106 జనరల్) | 2(జనరల్) | 1(జనరల్) | 7 |
| 9 | పబ్లిక్ హెల్త్ మేస్త్రి | 7 వ తరగతి ఉత్తీర్ణత | 1 ( స్త్రీలు) | - | - | 1 |
| 10 | పబ్లిక్ హెల్త్ వర్కర్ | 5. వ తరగతి ఉత్తీర్ణత | 3 (స్త్రీలు) | 3 (జనరల్) | 2(జనరల్) | 8 |
| 11 | కుక్ | 5. వ తరగతి ఉత్తీర్ణత | 1 ( స్త్రీలు) | - | 1 (జనరల్) | 2 |
| 12 | చౌకిదార్ | 5. వ తరగతి ఉత్తీర్ణత | 1 ( స్త్రీలు) | - | - | 1 |
| | | మొత్తము | 10 | 5 | 4 | 19 |
| | | **Grand Total** | **16** | **11** | **07** | **34** |

సూచనలు::

| | |
|---|---|
| 1 | ధరఖాస్తు చేసే నాటికి అభ్యర్ధి వయస్సు 18+ సంవత్సరములు పైబడి తేది:01.07.2020 నాటికి 52(42+10) సంవత్సరములు దాటి ఉండరాదు |
| 2 | అభ్యర్ధి బయోడేటా తో పాటు సదరం వైద్య ధృవీకరణ పత్రం జిల్లా మెడికల్ బోర్డు వారిచే జారీచేయబడి శారీరక చలన / దృష్టి లోపం గల దివ్యాంగులైతే కనీస వైకల్యం 40 శాతం మరియు బధిర మూగ, చెవుడు దివ్యాంగులు ఐతే కనీస వైకల్యం 75 శాతము కలిగి వుండాలి. |
| 3 | అభ్యర్ధి నిర్ణీత ధరఖాస్తుతో పాటు<br>1.సదరం వైద్య ధృవీకరణ పత్రము 2 .విద్యార్హత ధృవీకరణ పత్రములు 3.ఎంప్లాయ్మెంట్ కార్డు<br>4. 4 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు బొనోఫైడు ధృవ పత్రములు<br>5. స్థిర నివాస ధృవీకరణ పత్రములు<br>6. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసిన ప్రతి తో పాటుగా ఆన్ లైన్ లో చేసిన అన్ని ధృవీకరణ పత్రాలు (జిరాక్స్) సహాయ సంచాలకులు, విభిన్నప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్దుల సంక్షేమ శాఖ ప్రకాశం భవనం, ఒంగోలు -523001 నకు తేది: 22.03.2021 సాయంత్రం 05.00 గంటల లోగా స్వయంగా కాని లేదా తన ప్రతినిది తో కాని వచ్చి సమర్పించగలరు. |
| 4 | ఒకే అభ్యర్ధి ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు ధరఖాస్తు చేయదలచిన ప్రతి పోస్టునకు విడి విడి గా ధరఖాస్తు చేయవలెను. |
| 5 | **<u>ఎంపిక విధానము:</u>**<br>• జి.వో.యం.యస్.నెం.2, స్త్రీ ,శిశు మరియు వికలాంగుల సంక్షేమ శాఖ, తేది.19-02-2020 ప్రకారం, మహిళలకు ప్రకటించబడిన పోస్టులకు అర్హులైన అభ్యర్థులు లేనిచో అదే విభాగములో గల పురుష అభ్యర్థులను నియమించబడును.<br>**1** నుండి **4** వరకు చూపిన డి ఎస సి పరిధిలోని ఉద్యోగాలుకు ప్రభుత్వం ఉత్తర్వులు .నెం.74 సాధారణ పరిపాలన , సర్వీసెస్ –ఎ డిపార్టుమెంటు తేది: 14-07-2007 ప్రకారం డిగ్రీలో సాధించిన అత్యధిక మార్కుల ఆధారముగా ఎంపిక జరుగును.<br>**5.** డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్స్ (DMLT), BSC (MLT) ఆధారముగా<br>**6.** ఎలెక్ట్రికల్ డిప్లొమానందు ఉత్తీర్ణత లేదా హయ్యర్ టెక్నికల్ క్వాలిఫికేషన్ ఆధారముగా |

| | |
|---|---|
| | 7 ఇంటర్ తో పాటు 2 సంవత్సరముల యం.పి.హెచ్.ఎ కోర్సు ఉత్తీర్ణత<br>8 నుండి 12 వరకు చూపిన పోస్టులకు వైకల్య శాతానికి 20 మార్కులు, వయస్సుకు 20 మార్కులు, ఎంప్లాయిమెంట్ సీనియారిటీకు 10 మార్కులు ఇచ్చి వాటి మొత్తము పై వచ్చిన మార్కుల ఆధారముగా మెరిట్ లిస్టు ప్రకటించబడును.<br>**గమనిక:** డి.ఎస్.సి. పరిధిలోనికి రాని ఉద్యోగాలకు 5 వ తరగతి, 7 వ తరగతి, చదివిన వారిని బోన్ ఫైడ్ స్టడీ సర్టిఫికేట్ కలిగిన వారికి పరిగనములోకి తీసుకోనబడును.<br>అందులకు 5 వ తరగతి, 7 వ తరగతి, అర్హత లేకున్నా 10 వ తరగతి నేరుగా చదివినట్లుయితే పైనపేర్కొన్న క్రమ సంఖ్య 8 నుండి 12 వరకు ఉన్న ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొనవచ్చును. |
| 6 | క్రమ సంఖ్య 1 నుండి 4 వరకు చూపిన పోస్టులకు కంప్యూటర్ పరిజ్ఞానము కల్గి వుండాలి. ఇందులో మెరిట్ లిస్టులోని స్థానాలలో వున్న అభ్యర్ధులకు యస్.ఐ.సి.ఒంగోలు వారి ద్వారా కంప్యూటర్ టెస్ట్ నిర్వహించబడును. వారు కంప్యూటర్ చేయలేకపోతే మెరిట్ లిస్టు లోని మరియొక అభ్యర్ధికి అవకాశం ఇవ్వబడుతుంది. |
| 7 | ఏ పోస్ట్ నకు ఎంపిక అయిన అభ్యర్ధి అట్టి ఉద్యోగమునకు సంబంధించిన విధులు తానె ఖచ్చితముగా నిర్వర్తించవలసి ఉంటుంది. విధి నిర్వహణలో వైకల్యం కారణము చూపి విధులు నిర్వహించలేను అనరాదు. ఎంపిక ప్రక్రియ రోజే అభ్యర్ధి అట్టి ధ్రువికరణ పత్రము కమిటీ వారికి అందచేయాలి. |
| 8 | ఏ కారణం చేతనైన ప్రకటించిన అభ్యర్ధి తిరస్కరణకు గురైతే మెరిట్ లిస్టులోని తర్వాత అభ్యర్ధిని పరిగణలోకి తీసుకోబడుతుంది. |
| 9 | అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు తిరస్కరించబడును అట్టి ధరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరములు చేయబడవు. |
| 10 | ఈ ప్రకటనలోని ఉద్యోగాల సంఖ్య తగ్గవచ్చు లేదా పెరగవచ్చు మరియు మార్పులు చేర్పులు లేదా ప్రకటన పూర్తిగా రద్దు పరచే అధికారము జిల్లా కలెక్టర్ వారికి కలదు. |
| 11 | ప్రభుత్వఉత్తర్వుల సంఖ్య 104, తేది 24.3.2000 సాధారణ పరిపాలన యస్. పి. యఫ్.ఎ ప్రకారం అంధులు మరియు బదిరుల స్థానిక నివాసము నిర్ణయించబడును. |
| 12 | ఈ బ్యాక్ లాగ్ ఉద్యోగాల ప్రకటన, సూచనలు మరియు దరఖాస్తు ఫారము http://www.prakasam.ap.gov.in వెబ్ సైట్ లో Recruitment నందు SRD-Backlog Vacancies Notification for Differently Abled Persons March, 2021 పొందగలరు. |

జిల్లా కలెక్టర్& డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్,
ప్రకాశం జిల్లా

4/4

4/3/2021
A.D.I.D.W

4.3.2021
JC (A&W)